క్లుప్తంగా

అందుబాటులో పచ్చి రొట్ట విత్తనాలు

పుల్లలచెరువు: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 50 శాతం రాయితీపై అందజేయనున్నట్లు వ్యవసాయాధికారి సుధీర్‌బాబు బుధవారం తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు అవసరమైన రైతులు ఆర్బీకేలోని గ్రామ వీవోఏలను సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకుని నగదు మొత్తాన్ని చెల్లించాలన్నారు. జీలుగ విత్తనాలు కిలో రూ.79 ఉండగా 50 శాతం రాయితీపై 39.50లు, జనుము విత్తనాలు కిలో రూ.84లు ఉండగా రూ.42లకు, పిల్లి పెసర రూ.48.50లకు విక్రయిస్తున్నట్లు చెప్పారు.

గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ముండ్లమూరు: మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీ ఓబులేశు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డుల వద్ద తీగజాతి మొక్కలు నాటాలన్నారు. ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట



ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్త జనులు

త్రిపురాంతకం: పట్టాభిరామచంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. త్రిపురాంతకంలోని పాతముడివేముల గ్రామంలో శ్రీసీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలు, ధ్వజ స్తంభం, శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా వేదపండితులు జరిపించారు. ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రతిష్టల సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు, దంపతుల పూజలు జరిగాయి. అనంతరం అన్నదానం చేశారు.

చండీ యాగానికి తరలి వెళ్లిన భక్తులు



చండీ యాగానికి వెళ్తున్న భక్తులు

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో నిర్వహిస్తున్న రాజ శ్యామల చండీ మహాలక్ష్మి యాగానికి మార్కాపురం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సుల్లో తరలి వెళ్లారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, అందరూ సుభిక్షంగా ఉండాలని గత 4 రోజులుగా యాగం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సుమారు వంద మంది భక్తులు విజయవాడ వెళ్లారు. భక్తులు చండీ యాగంలో పాల్గొనడంతోపాటు దుర్గమ్మ, మంగళగిరిలోని పానకాల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని వచ్చే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెన్నకేశవస్వామి ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ కేశవరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు అప్పన్నాచార్యులు, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి పాల్గొన్నారు. భక్తులు వెళ్తున్న బస్సును చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు.

సబ్సిడీపై విత్తనాలు పంపిణీ



విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. బుధవారం నాయుడుపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. కేజీ జీలుగలు రూ.84 కాగా రూ.42కు, జనుములు రూ.79 కాగా రూ.39.50, పిల్లిపిసర రూ.77.60 కాగా రూ.38.80కు అందిస్తునట్లు ఏఓ శ్రీనివాసులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణాచెంచిరెడ్డి, సర్పంచ్ అరుణ, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఏడీఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

తర్లుపాడు: పీఎం కిసాన్ పథకం కింద ఆర్థిక సాయం పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో 1624 మంది రైతులకు సంబంధించి ఈకేవైసీ పెండింగ్ ఉందని చెప్పారు. సచివాలయం, ఆర్బీకేలో రైతులు సంప్రదించాలని సూచించారు.

దేశానికే ఆదర్శంగా గ్రామ సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- నాయుడుపల్లిలో సచివాలయం, ఆర్బీకే ప్రారంభం



గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. నాయుడుపల్లి గ్రామంలో రూ.61 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయాల్లో 600కు పైగా సేవలు ప్రజలకు అందుతున్నాయన్నారు. గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్న, పథకాలు పొందాలన్నా మండల కేంద్రంలోని కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఎక్కడా అలాంటి పరిస్థితి లేదన్నారు. రైతులు కూడా గతంలో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల కోసం రోడ్డెక్కిన సంఘటనలు ఉన్నాయని, నేడు గ్రామంలోని ఆర్బీకేలో అవన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిన సీఎంకు ప్రజల తరఫున కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. సచివాలయ వ్యవస్థ రాబోయే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా అమలయ్యే అవకాశం ఉందని ఇప్పటికే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడికి వచ్చి అధ్యయనం చేసి వెళ్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణాచెంచిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఎం.అరుణ, ఎంపీటీసీ వీరనారాయణమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, వ్యవసాయ శాఖ ఏడీ రమాదేవి, ఏఓ శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

26న కృత్రిమ అవయవాల పంపిణీ

- వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ, మున్సిపల్ చైర్మన్ కృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26న కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయం వద్ద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు డి.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, బ్లైండ్ స్టిక్స్, హ్యాండ్ స్టిక్స్, ట్రై సైకిళ్లు అందిస్తున్నట్లు వివరించారు. కృత్రిమ అవయవాలు అవసరమైనా, పరికరాలు అందని దివ్యాంగుల పేర్లు నమోదు చేసుకుంటామని, మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘ నాయకులు ఎస్‌వీ రమణారెడ్డి, ఎల్.శేఖర్, బాలచంద్రుడు, బీవీ నరసింహారావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు

తాళ్లూరు: అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చి అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. రామతీర్థం నీటి సరఫరా విషయంలో గ్రామ కార్యదర్శులు నీటి సరఫరా అవుతున్నాదా లేదా అన్న విషయాలను పరిశీలించి సర్టిఫికెట్ మంజూరు చెయ్యాలని సూచించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న ఆధ్వర్యంలో నవరత్నాల అమలుతో ప్రతి నివాసంలో మేలు చేకూర్చామని, రాబోవు రోజుల్లో ప్రజాప్రతినిధుల సహకారంతో వారి మద్దతు కూడగట్టి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రూ.70 లక్షల విలువైన రామతీర్థం నీటి సరఫరాలో తగిన సర్టిఫికెట్స్ తీసుకోకుండా బిల్లులు ఎలా మంజూరు చేస్తున్నారని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావును ప్రశ్నించారు. శివరామపురం సెక్రటరీ నరేంద్రకు రికార్డులు ఎందుకు అప్పగించకుండా కాల యాపన చేస్తున్నారని, అక్కడ ప్రజల సమస్యల పరిస్థితి ఏమిటన్నారు. రామభద్రాపురం సర్పంచి వెంకట లక్ష్మి రామతీర్థం నీరు సరఫరా కావటం లేదని, నివాసాల మంజూరు సమాచారం ఇవ్వటం లేదని, కోఆప్షన్ కరిముల్లా డీప్‌బోరు పని చేయటం లేదని, ఎంపీటీసీ బాలకోటయ్య విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చెయ్యాలని, సర్పంచి మందా శ్యామ్సన్ పాఠశాలలో ఉపాధ్యాయులు సక్రమంగా పనిచెయ్యటం లేదని, తాళ్లూరు-2 ఎంపీటీసీ ప్రభుదాస్ వాటర్‌ప్లాంట్ పనిచెయ్యటం లేదని సభ దృష్టికి తెచ్చారు. దోసకాయలపాడు సర్పంచి కోట శివలక్ష్మి పలువురి నియామకంలో తమకు సమాచారం ఉండటం లేదని, తురకపాలెం సర్పంచి గురువారెడ్డి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు తమకు తెలపటం లేదని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. వైస్ ఎంపీపీ ప్రియాంక నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీడీఓ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల వద్దకు సేవలు దగ్గరగా చేర్చేందుకు సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చారని, ప్రతి సేవను సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్స్ వద్ద నమోదు చేసుకుని రసీదు పొందాలని సూచించారు. శివరామపురం గ్రామ కార్యదర్శికి రికార్డులు అప్పగించే విధంగా చర్య తీసుకుంటున్నట్లు చెప్పారు. వలంటీర్ల విషయంలో ఎంపీడీఓ బెదిరింపు ధోరణులకు దిగటం సరికాదని సొసైటీ చైర్మన్ శనివారపు శ్రీనివాసరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. తహసీల్దార్ రామ్మోహన్‌రావు, పశువైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి, ఏఈ వీరబ్రహ్మం, ఏపీఓ మురళి, ఏపీఎం దేవరాజ్, వైద్యాధికారి ఖాదర్‌మస్తాన్, వైద్యులు మౌనిక, శిరీష, ఎంఈఓ జి.సబ్బయ్య, సీడీపీఓ సీహెచ్ భారతి తమ శాఖలు పురోగతిని వివరించారు. అనంతరం హోమియో వైద్యురాలు శిరీష ఆధ్వర్యంలో ఎండ వేడిమి నుంచి ఉపశమనానికి హోమియో మాత్రలు, వైద్యాధికారి ఖాదర్ మస్తాన్‌బీ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ కిట్స్ పాయింట్స్‌ను ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు ప్రారంభించారు.

ఆప్యాయంగా పలకరిస్తూ.. పథకాలు వివరిస్తూ..

- ఆముదాలపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం
- సంక్షేమ పథకాల లబ్ధిని వివరించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: ఏం తాతా బాగున్నావా.. అవ్వా పింఛను సక్రమంగా అందుతోందా.. అమ్మా మీ ఖాతాలో అమ్మఒడి డబ్బు జమైందా, జగనన్న విద్యా కానుక అందిందా.. పెద్దాయనా రైతు భరోసా వచ్చిందా.. అక్కా ఇంటి స్థలం ఇచ్చారా అంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి. బుధవారం రాత్రి పొదిలి మండలంలోని ఆముదాలపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. తొలుత స్థానిక నాయకులు నల్లతంగుల వెంకటరెడ్డి, మద్దిరాల నరసింహారెడ్డి, గోపవరపు మాలకొండారెడ్డి, శిరిమల్లె శ్రీనివాసులు, బ్రహ్మకొండారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెలే గడప గడపకూ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. అర్హులై ఉండి పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నారా అని ఆరాతీశారు. తాగేనీరు, డ్రైనేజీ సమస్యలను గ్రామస్తులు ప్రస్తావించగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాదయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతం నేరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, ఈఓఆర్డీ రాజశేఖర్, పీఆర్ ఏఈ మస్తాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, కన్వీనర్ జి.శ్రీనివాసులు, గుజ్జుల రమణారెడ్డి, అంబవరపు నారాయణరెడ్డి, కోదండరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన పీడీ



కూలీలతో మాట్లాడుతున్న పీడీ శీనారెడ్డి



ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఏపీవో

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోట, రుద్రసముద్రం, ఇండ్లచెరువు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పీడీ శీనారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకే పనులు చేయాలని, ఈ నెలలో ఎండ తీవ్రత ఎక్కువ ఉందన్నారు. రోజూ సరాసరి సగటు రూ.272 కూలి వచ్చేలా ప్రతి మనిషి పని చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు తప్పకుండా ప్రభుత్వం పని కల్పిస్తోందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేతనాలు ఏ వారానికి ఆ వారం అప్‌డేట్ చేసి చెల్లించే విధంగా చూడాలని ఉపాధి సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం గంగదేవిపల్లిలో అమృత సరోవర్ మంజూరైందని, దానికి సంబంధించిన స్థలాన్ని శీనారెడ్డి పరిశీలించారు. వర్షాకాలం వచ్చేలోపు అమృత సరోవర్‌ను పూర్తి చేసి నీటి శాతం పెంచాలని పీడీ శీనారెడ్డి ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఏపీఓ దేవయ్య, ఈసీలు ఉన్నారు.

దర్శి: ఫీల్డ్ అసిస్టెంట్‌లే మస్టర్‌లు వేయాలని ఏపీఓ కళ్యాణి ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నడింపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు తమకు ఫీల్డ్ అసిస్టెంట్ బదులు మేట్‌లు వచ్చి ఫొటోలు తీసుకుని మస్టర్ వేస్తున్నారని మంగళవారం సాయంత్రం ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లే వచ్చి మస్టర్‌లు వేయాలని ఏపీఓ కళ్యాణితో మాట్లాడారు. ఇక నుంచి ఫీల్డ్ అసిస్టెంట్‌లే మస్టర్‌లు వేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి కూలీలు నిర్దేశించిన ప్రాంతంలో కాకుండా వేరే ప్రాంతాల్లో పనుల చేస్తున్నారని మేట్లు చెప్తున్నారని అలా చేయవద్దని వారికి తెలియజేశారు. ఈ విషయాన్ని వివాదం చేసేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నం చేశారు. సమస్య పరిష్కారమైనా కూలీలతో ధర్నాలు చేయించేందుకు విశ్వప్రయత్నం చేయడం గమనార్హం.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

గిద్దలూరు రూరల్: మండలంలోని అంబవరంలో ఉపాధి హామీ కూలీ బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొమ్ము వెంకటయ్య (65) రోజూ ఉపాధి పనులకు వెళ్తుంటాడు. బుధవారం పని ప్రదేశంలో ఒక్కసారిగా గుండెనొప్పితో బాధపడతూ నేలకొరిగి మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

పుల్లలచెరువు: ఉపాధి హామీ పథకంలో కొలతల ప్రకారం కూలి చెల్లిస్తారని ఏపీఓ ఎలీశా తెలిపారు. ఆయన బుధవారం పుల్లలచెరువు, గంగవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం కూలి రూ.272 చెల్లిస్తోందని, ప్రతి ఒక్కరూ ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే మొత్తం కూలి పడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. పనులు సకాలం చేయాలని సూచించారు. ఈయన వెంట టీఏ, క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నారు.

చంద్రబాబు సభలో గాయపడిన వ్యక్తి మృతి

యర్రగొండపాలెం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు సభకు వచ్చి గాయపడిన వ్యక్తి బుధవారం మృతి చెందాడు. ఈ నెల 21న చంద్రబాబు నాయుడు యర్రగొండపాలెం వచ్చారు. ఆయన సభలో పాల్గొనేందుకు వచ్చిన పెద్దదోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన చేదూరి రాజయ్య (57)కు గాయలయ్యాయి. వెంటనే అతడిని ఒంగోలు రిమ్స్‌లో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం గుంటురులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయించారు. అతడి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్లమని చెప్పడంతో అతడిని తీసుకొచ్చి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజయ్య మృతి చెందాడు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

ముండ్లమూరు: మండల కేంద్రం ముండ్లమూరు వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం లోకోస్ యాప్ గురించి గ్రామ సంఘ ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం హనుమంతరావు మాట్లాడుతూ సంఘాల వివరాలు ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలోనే ఉండేవన్నారు. లోకోస్ యాప్ ద్వారా దేశ వ్యాప్తంగా కనిపించేలా విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన డేటా నమోదులో సభ్యుల సమాచారంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్‌తో పాటు లోకోస్ యాప్ ద్వారా నూతన సమాచారాన్ని పొందుపరచాలన్నారు. మూడు దశల్లో మెంబర్ ప్రొఫైల్, సంఘ ప్రొఫైల్, వీఓ ప్రొఫైల్ ద్వారా నమోదుకు గ్రామ సంఘ సహాయకులకు శిక్షణ ఇచ్చారు. సీసీలు వీఓఏలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని చింతలపల్లె, కూరాకువానిపల్లె, వర్ధనపల్లె గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 107వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు భారీ ఎత్తున ప్రజలు హాజరై ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చింతలపల్లె గ్రామంలోని గ్రామ సచివాలయ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తొలుత శిలాఫలకాన్ని ప్రారంభించి అనంతరం రిబ్బన్ కట్ చేసి గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో పర్యటించిన సందర్భాల్లో ప్రజల నుంచి అర్జీలు అధికంగా వచ్చేవని, ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ అమలు చేయని పథకాలు నేడు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చూసుకోవాలంటే ప్రజల ఆశీర్వాదాలు తప్పనిసరిగా అందించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకట నాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, చింతలపల్లె, రాజుపాలెం, పుల్లారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్‌లు సారె రమణమ్మ, హటేల్ పీరా, నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సారె జనార్దన్ నాయుడు, బాదం వేణుగోపాల్, ఏలూరి రమణయ్య, వెంగయ్య చౌదరి, అలెగ్జాండర్, తిరుమలనాథ్, చంద్ర, సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నరసయ్య, ఏఓ రాజశ్రీ, ఎంఈవో వెంకటేశ్వర్లు, విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి, ఏపీఎం పాండురంగప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సకాలంలో వర్షాలు



విద్యుత్ ప్రభపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

తర్లుపాడు: దివంగత మహానేత వైఎస్సార్ హయాంలో, అలాగే సీఎం వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనలో మాత్రమే సకాలంలో వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉన్నారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సీతానాగులవరం గ్రామంలో శ్రీ వీరాంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఎమ్మెల్యే మాట్లాడారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు అధిక దిగుబడి పొందారన్నారు. పొగాకు, మిర్చికి మంచి ధర దక్కడంతో రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. రైతులకు అవసరమైన విత్తనం దగ్గర నుంచి పంట అమ్ముకునే వరకు రైతు భరోసా కేంద్రాలు అండగా ఉంటున్నాయన్నారు. పంటలకు ఎటువంటి నష్టం జరిగినా రెండు నెలల్లోపు ఇన్పుట్ సబ్సిడీ అందజేసి ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా కుల, వర్గ, రాజకీయ భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికి సాయం చేయడం మన భాధ్యత అని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, 70 శాతం పథకాలు వారి పేరునే మంజూరు చేస్తోందన్నారు. గ్రామంలో జగనన్న కాలనీలో కొందరికి ఇంటి స్థలాలు పెండింగ్‌లో ఉన్నట్లు సర్పంచ్ ఆంజనేయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఎంపీటీసీ అంకయ్య, పార్టీ ముఖ్య నాయకులు దాసయ్య తదితరులు ఎమ్మెల్యే కేపీకి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీలు పుణ్యవతమ్మ, కె.సుజాత, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గాయం శ్రీనివాసరెడ్డి, టి.రమణారెడ్డి, బాలయ్య, రసూల్ షాజహాన్, నవ్య, రమణయ్య, కాశయ్య, పెద్ద మస్తాన్, రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, హరి, వైస్ సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, బి.సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా..
- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అరుణాచెంచిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీడీఓ నరసింహులు, పక్కన ఎంపీపీ అరుణాచెంచిరెడ్డి

మార్కాపురం: గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని ఎంపీపీ పి.అరుణాచెంచిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మార్కాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గ్రామాల్లో నీటి సమస్య తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యేతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఎంఈఓ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని 32 పాఠశాలలో నాడునేడు పనులు జరుగుతున్నాయని ఈ నెలాఖరుకు ప్రతి పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు పనులు పూర్తి చేస్తామన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు, ఈ నెలాఖరుకల్లా తమకు చేరతాయని పాఠశాల వారీగా జూన్ 12లోగా హెచ్‌ఎంలకు అందిస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ ఏఈ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. జగనన్న కాలనీలో ఇప్పటి వరకు 152 విద్యుత్ మీటర్లు బిగించామని, 232 ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆర్బీకే ద్వారా 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్నామని, ఈ నెలాఖరుకు రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఎంపీడీఓ నరసింహులు, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కొండయ్య, పశువైద్యాధికారి లీనాగ్రేస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు నిమ్మవరం, చల్లావారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

పొదిలి రూరల్: మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ పరిధిలోని నిమ్మవరం, చల్లావారిపాలెంలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

భార్యపై అంబుతో దాడి

యర్రగొండపాలెం: దంపతుల మధ్య జరిగిన గొడవల కారణంగా భర్త తన భార్యపై అంబుతో దాడి చేసి గాయపరిచాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. మండలంలోని నారుతడికల చెంచు గూడెంలో కుడుముల చంటి అతని భార్య మరియమ్మలు గొడవ పడ్డారు. కోపోద్రిక్తుడైన చంటి ఇంట్లో ఉన్న అంబు తీసుకొని మరియమ్మపై దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన ఆమెను బుధవారం యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు.

రైతులు విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: ప్రభుత్వం రాయితీపై ఇచ్చే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని చింతలపల్లె రైతు భరోసా కేంద్రంలో ఆయన బుధవారం రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై ఇచ్చిన పచ్చిరొట్ట పైర్ల విత్తనాలను అర్హులకు అందజేశారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పక్షపాతి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనేనని కొనియాడారు. రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుంటారని, వారి కష్టాలను తెలుసుకుని మళ్లీ అలాంటి కష్టాలు రాకుండా ఆ సమస్యను పరిష్కరిస్తారన్నారు. రైతులు 50 శాతం సబ్సిడీపై జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పొందాలని, వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, గ్రామ సర్పంచ్‌లు సారె రమణమ్మ, నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, సారె జనార్దన్ నాయుడు, గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీనాయక్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నరసయ్య, ఏఓ రాజశ్రీ పాల్గొన్నారు.